ప్రజాజ్యోతి
శనివారం 18 ఏప్రిల్ 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి



# సీఎం సభ విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే విజయరమణ రావు**

# నేరస్తుల కంటే పోలీసులు ముందుండాలి

**రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి**



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 17,ప్రజాజ్యోతి:**

రాష్ట్రంలో మారుతున్న నేరాల స్వరూపాన్ని దృష్టిలో ఉంచుకుని, నేరస్తుల కంటే ముందే పోలీసులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు.

2

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం

2



- రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్
- ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్లలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే
- డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్స పై శిక్షణ, అవగాహన

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ 17 )**

ప్రజాజ్యోతి)వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ నుంచి వారోత్సవాల సందర్భంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో జిల్లాలోని ఆర్టీసీ, విద్యాసంస్థలు, ఆటో, మున్సిపల్, ఇతర వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

# రోడ్డు భద్రత.. అందరి బాధ్యత

- రోడ్డు ప్రమాదాల్లో ఏడాదిలో 7,500 ప్రాణాలు బలి
- హత్యలకంటే ప్రమాదాలే భయంకరం
- డిఫెన్సివ్ డ్రైవింగ్ లేకపోతే ప్రమాదం తప్పదు
- హెల్మెట్,సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి
- మైనర్ల డ్రైవింగ్,డ్రంక్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తప్పవు
- 'అరైవ్ అలైవ్'తో యాక్షన్‌లోకి పోలీస్ శాఖ

9



# మహిళా బిల్లు వీగిపోవడం విచారకరం:

2

**బీజేపీ నాయకురాలు కవిత**



**కరీంనగర్ కలెక్టరేట్,ఏప్రిల్ 17 ( ప్రజాజ్యోతి )**

నారీ శక్తికి వందనం చేసే నారీ శక్తి వందన్ అధినియం చారిత్రాత్మకమైన చట్టమని, అలాంటి మహిళా బిల్లుకు ప్రతిపక్షాలు అడ్డు తగలడం విచారకరమని బీజేపీ రాష్ట్ర మహిళా నాయకురాలు,

# గిరిజన వసతి గృహ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు..
- బాలికలకు ఏ ఇబ్బంది రావద్దు..
- అన్ని సౌకర్యాలు కల్పించాలి..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

2



## నేరస్తుల కంటే పోలీసులు ముందుండాలి

(మొదటి పేజీ తరువాయి)



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొనేందుకు శుక్రవారం కరీంనగర్‌కు విచ్చేసిన ఆయన, పోలీసు అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ కరీంనగర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గతంలో ఇక్కడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్‌హెచ్ఓగా పనిచేసిన అనుభవాలను ఆయన నెమరువేసుకున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు, ఇలాంటి ఎమర్జింగ్ క్రైమ్స్‌ను ఎదుర్కోవడానికి పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడం ద్వారా నేరాలను ముందుగానే అరికట్టవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితిని, నేరాల ధోరణిని వివరించారు. కమిషనరేట్ పరిధిలో చేపడుతున్న భద్రతా చర్యలను డీజీపీ అభినందించారు.ఇటీవల సంచలనం సృష్టించిన పలు కేసులను ఛేదించిన అధికారులను డీజీపీ ప్రత్యేకంగా అభినందించి, నగదు రివార్డులు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## మహిళా బిల్లు వీగిపోవడం విచారకరం

(మొదటి పేజీ తరువాయి)

సినీనటి కవిత ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం కరీంనగర్‌లో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో గీతా భవన్ నుంచి కళాభారతి వరకు నారీ శక్తి వందన్ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కళాభారతిలో జరిగిన మహిళల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీ శక్తి వందన్ అధినియాన్ని అమలు చేయడంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం సృష్టిస్తున్నాయని విమర్శించారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృషితో 2023లో పార్లమెంట్‌లో ఆమోదం పొందిందని గుర్తుచేశారు.మహిళల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ ప్రాధాన్యం విషయంలో ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి లేదని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మహిళా సాధికారతకు మోదీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, మహిళలకు తగిన గుర్తింపు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో శోభక్క, నిర్మల దేవి, జయశ్రీ, సాధినేని లావణ్య, మంజుల, ఉమారాణి, శ్రీలేఖ, ప్రభావతి, రమ్య,

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

, సీపీఆర్ ప్రథమ చికిత్సపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.ఈసందర్భంగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్‌నాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా స్పందించి ప్రాణాలు కాపాడేది వాహనాల డ్రైవర్లేనని తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనల మేరకు మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,అలాగే విద్యార్థుల రవాణాలో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు 'రహవీర్' పథకం కింద ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులను సమీప ప్రధాన రహదారుల వెండి ఉన్న ఆసుపత్రులకు తరలిస్తే, వారికి వారం రోజులపాటు ఉచిత చికిత్స అందిస్తూ.. రూ.1,50,000 వరకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని వివరించారు.ప్రమాద సమయంలో భయపడకుండా బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి 'రహవీర్' పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం ఇస్తామని తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని, ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణలో రోజుకు సుమారు 70 రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయని అందులో 20 వరకు మరణాలు జరుగుతున్నాయని వెల్లడించారు.ఓవర్ స్పీడ్, తప్పుగా ఓవర్ టేకింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు.



ఇందులో భాగంగా జూన 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. దేశంలో గత ఏడాది 4,70,000 ప్రమాదాలు జరిగాయని,దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. యుద్ధాలు, వ్యాధుల ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని పేర్కొన్నారు. తమ కుటుంబ, పిల్లల బాధ్యతను గుర్తు పెట్టుకొని జాగ్రతగా వెళ్లాలని పేర్కొన్నారు. ప్రతి నెలా రోడ్డు సేఫ్టీ కమిటీ మీటింగ్ ఆర్అండ్ బీ,పీఆర్,పోలీస్,రవాణా శాఖ,ఆర్టీసీ అధికారులతో సమావేశం పెడుతున్నామని,బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, నివారణ చర్యలు,సైన్ బోర్డ్స్ ఏర్పాటు తదితర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. స్కూల్ ఆటోలు, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దని స్పష్టం చేశారు. డ్రైవర్లకు కంటి పరీక్షలతో ఎంతో మేలని, వైద్యుల సూచన మేరకు కంటి అద్దాలు వాడాలని సూచించారు.

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.**

ప్రస్తుతం ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటి ఆధ్వర్యంలో జిల్లాలో 08 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగింది. కొదురుపాక బ్రిడ్జ్ చౌరస్తా, నందికమాన్ చౌరస్తా, వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ చౌరస్తా,సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా, పెద్దూర్, ఎల్లారెడ్డిపేట హెచ్‌పి పెట్రోల్ బాంక్ వద్ద, తంగళ్ళపల్లి పద్మనగర్,, సారంపల్లి లుగా గుర్తించడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని వాహనాదాహరులు జాగ్రత్తగా వెళ్లాలన్నారు. జిల్లాలో వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మేజర్లకే జాగ్రత్తలు చెపుతూ వాహనాలు ఇవ్వాలని స్పష్టం చేశారు.

## సీఎం సభ విజయవంతం చేయాలి

సుల్తానాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి): ఈనెల 20న మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను ఘనంగా విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో జూలపల్లి, ఎలిగేడు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అధిక సంఖ్యలో ప్రజలను సమీకరించాలని సూచించారు. సభ విజయవంతం కోసం పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించి ప్రజలను సభకు తరలించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఎలిగేడు, జూలపల్లి మండల పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన వసతి గృహ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి )**

గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులనుఆదేశించారు. బాలికలకు వసతులు సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. శుక్రవారం రాత్రి కరీంనగర్ లోని రామ్ నగర్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహాన్ని మొత్తం పర్యవేక్షించారు. వంటగది టాయిలెట్స్ విద్యార్థుల ఉండే వసతి గదులను పరిశీలించారు.బాలికలతో మాట్లాడారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులతోను మాట్లాడారు. బాలికల సంఖ్య.. వసతుల కల్పన సౌకర్యాలు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. భోజనము వసతులు ఎలా ఉన్నాయని బాలికలను తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దోమల బెడద లేకుండా చూడాలన్నారు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని వసతుల కల్పనలో ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూడండి**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సత్వరమే పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. శుక్రవారం రాత్రి కరీంనగర్ నగర పరిధిలోని నాలుగో డివిజన్ గోపాల్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను





జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని సూచించారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ గృహ నిర్మాణ శాఖ అధికారులు పనులు త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లించాలని ఆదేశించారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టేలా చూడాలని డిజైన్ లోను ఎలాంటి మార్పు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీనివాస్ స్థానిక కార్పొరేటర్ భూపతి రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**సఖి కేంద్రం సందర్శన**

కరీంనగర్ సప్తగిరి కాలనీలో ఉన్న సఖి కేంద్రాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం నిర్వహణ సేవలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రం నిర్వాహకులు బాధితులకు అత్యుత్తమ సేవలందించాలని ఆదేశించారు. బాధితులకు తగిన కౌన్సిలింగ్ ఇస్తూ భరోసా కల్పించాలని సూచించారు. భరోసా కోసం వచ్చే బాధితులకు అనంత అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సఖి కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. జిల్లా సంక్షేమ సరస్వతి పాల్గొన్నారు.

# గంభీరావుపేట సెక్షన్‌లో 3.0 కి.మీ. 33కేవీ ఇంటర్‌లింక్ లైన్ విజయవంతంగా చార్జ్



**గంభీరావుపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట సెక్షన్ పరిధి లోని కొత్తపల్లి గ్రామంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించే మహత్తర లక్ష్యంతో 3.0 కిలోమీటర్ల పొడవైన 33కేవీ ఇంటర్‌లింక్ లైన్‌ను విజయవంతంగా శుక్రవారం చార్జ్ చేశామని ఎన్పీడీసీయల్ చీఫ్ ఇంజినీర్ (ఆపరేషన్స్1), బి. అశోక్ తెలిపారు.విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో చేపట్టిన ఈ ఇంటర్లింకింగ్ లైన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఆపరేషన్స్), సిరిసిల్ల టి. వేణు మాధవ్ గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో, వారి సమక్షంలో అత్యంత విజయవంతంగా నిర్వహించబడిందని అన్నారు.ఈ ఇంటర్‌లింక్ లైన్ ప్రారంభంతో కొత్తపల్లి, శ్రీగాధ, కొల్లమద్ది, రాజుపేట గ్రామాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఇప్పుడు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందని శ్రీ అశోక్, స్పష్టం చేశారు. ఏదైనా సాంకేతిక లోపం ఏర్పడినప్పుడు లేదా భారీ వర్షాలు, ఈదురుగాలులు, ఉరుములు మెరుపులు వంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రధాన విద్యుత్ లైన్లలో అంతరాయాలు సంభవించినప్పుడు, ఈ ఇంటర్‌లింక్ లైన్ ద్వారా ప్రత్యామ్నాయ మార్గంలో నిరవధికంగా విద్యుత్ సరఫరా కొనసాగించడం సాధ్యమవుతుందని ఆయన వివరించారు. దీని వలన గ్రామీణ ప్రాంత వినియోగదారులకు కరెంటు అంతరాయాలు గణనీయంగా తగ్గుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గృహవినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సేవలు లభిస్తాయని, అశోక్ వివరించారు.ఈ కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలో, అత్యంత నేర్పుతో విజయవంతంగా పూర్తిచేసిన గంభీరావుపేట సెక్షన్ సిబ్బందిని,సంబంధిత ఇంజినీర్లను సీఈ శ్రీ బి. అశోక్ గారు , ఎస్ఈ శ్రీ టి. వేణు మాధవ్ అభినందించారు. గ్రామీణ ప్రాంత వినియోగదారులకు అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ విభాగపు అత్యున్నత లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం శ్రమిస్తామని వారు పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో సర్కిల్ పరిధిలోని ఇతర సబ్‌స్టేషన్లకు కూడా ఇలాంటి ఇంటర్‌లింక్ లైన్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలురూపొందిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజన్నసిరిసిల్లసర్కిల్సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఆపరేషన్స్) టి. వేణు మాధవ్ , డివిజినల్ ఇంజినీర్ ఎస్. అంజయ్య , అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ శ్రీ శ్రీనివాస్ , అసిస్టెంట్ ఇంజినీర్లు ఆనంద్ , పద్మ మరియు గంభీరావుపేట సెక్షన్ సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం**

**గంభీరావుపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలంలో నాణ్యమైన వరి సన్న విత్తనాల విక్రయాలను ప్రోత్సహించేందుకు శుక్రవారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అఫ్జల్ బేగం మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు నాణ్యమైన మరియు శ్రేష్టమైన వరి విత్తనాలను ఉపయోగించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అందుకుగాను డీలర్లు రైతులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ,అలాగే నకిలీ విత్తనాల విక్రయాలను పూర్తిగా నివారించాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని హెచ్చరించారు. రైతులకు అవసరమైన విత్తనాలు సమయానికి అందేలా చూడాలని, ధరలు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. .సలావుద్దీన్ ఏ ఈ ఓ ప్రవీణ్, పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సేవలకు ప్రశంసలు



**ముస్తాబాద్, ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో శుక్రవారం జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మరాజం అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ సేవా కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించారు. సందర్శన అనంతరం లక్ష్మరాజం మాట్లాడుతూ, అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ఇవి నిజంగా ప్రశంసనీయమని పేర్కొన్నారు. పేదలు, నిరుపేదలు మరియు అవసరమైన వారికి అండగా నిలుస్తూ, సమాజాభివృద్ధికి తోడ్పడుతున్న ఈ కార్యక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. ఫౌండేషన్ సభ్యుల సేవా భావాన్ని కొనియాడుతూ, వారి కృషి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమం గ్రామంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పగా, ఫౌండేషన్ కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభించనుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గౌరవ సర్పంచ్ శంకర్ జిల్లా సంక్షేమశాఖ అధికారిని సన్మానించారు. కార్యక్రమంలో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు కూర సావిత్రి, ఉపాధ్యక్షులు పి. స్వరూప, కార్యదర్శి బి. పద్మ, సభ్యులు పి. రమ్య, బి. విజయలక్ష్మి, ఉప సర్పంచ్ నవీన్ , నాయకులు శ్రీనివాస్ రావు , మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యోగుల నిరసన

**ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్**



**ధర్మారం,ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి న్యూస్):** తెలంగాణ ఉద్యోగ,గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్స్ సంఘాల సమాఖ్య (టీజీఈజేఏసీ)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్మారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లను వినిపించారు. ముఖ్యంగా 2వ పీఆర్సీ అమలు,డీఏ బకాయిల చెల్లింపు,ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని నినాదాలు చేశారు.అనంతరం తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు,కార్మికులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## 19 న ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

**చొప్పదండి, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల 6, 7 8, 9, 10 తరగతిలకు ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. 2026 27 విద్యా సంవత్సరానికి ఈ ప్రవేశ పరీక్ష జరుగుతుందని, ఆరవ తరగతి విద్యార్థులకు ఆరోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 7, 8 9, 10 తరగతి లకు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు.



## అనాధ పిల్లల పట్ల ఔదార్యం

**చొప్పదండి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** అనాధ పిల్లల పట్ల కరీంనగర్ వన్ హాస్పిటల్ అధినేత మర్రి మహేష్‌రెడ్డి ఔదార్యం చాటారు. చొప్పదండి మండలం చాకుంట గ్రామంలో టీ వల్ల అనారోగ్యంతో మృతి చెందిన దంపతులు తిరుపతి లావణ్య ఇద్దరు కుమారులు ఆదిత్య, శ్రీనివాస్ లకు పూర్తి విద్య, వైద్య ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు. అనాధ పిల్లలను అక్కున చేర్చుకున్న హాస్పిటల్ అధినేతను గ్రామస్తులు అభినందించారు.

## వేములవాడలో శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించిన ఐజీపి రమేష్




**వేములవాడ,ఏప్రిల్,17:ప్రజాజ్యోతి.:** వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర రైల్వే మరియు రోడ్డు భద్రత ఐజీపి గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయానికి చేరుకున్న ఐజీపి గారికి ఆలయ అర్చకులు,వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.దర్శనం అనంతరం ఆలయ మండపంలో స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.వారి వెంట వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ వీరప్రసాద్,ఆర్.ఐ సురేష్, ఎస్సైలు ,అలాగే ప్రోటోకాల్ ఏఈఓ. జి. అశోక్ కుమార్,ఆలయ పర్యవేక్షకులు ఎన్. రాజేందర్, ఆలయ ఉద్యోగులు కూడా హాజరయ్యారు.



## చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,ఏప్రిల్,17:ప్రజాజ్యోతి** :వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా మున్సిపల్ యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, వివిధ వార్డుల కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## అలంగీర్ మస్జిద్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):**వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు అలంగీర్ మస్జిద్ ఆధ్వర్యంలో పట్టణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని స్థానిక తహసీల్దార్ బషీరోద్దీన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో పాదచారులు, ప్రయాణికులు, కార్మికులకు చల్లటి తాగునీరు అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. చలివేంద్రం ద్వారా ప్రతిరోజూ ఉచితంగా చల్లని నీరు అందించడం వల్ల ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు.అబ్దుల్ హకీం మస్జిద్ ఏ.క్యూ. నదీం, అలీ, డాక్టర్ కలీం, రఫీఖ్, మసూద్, జావిద్, ఆసిఫ్ త మస్జిద్

# జాతీయ స్థాయిలో మెరిసిన మిలీనియం స్కూల్ ప్రతిభ

- ఆధునిక విద్యా విధానాలతో దూసుకెళ్తున్న పాఠశాల
- విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యం
- పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్17 (ప్రజాజ్యోతి ):** జాతీయ స్థాయిలో లీడ్ సంస్థ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక “శిక్ష అవార్డ్స్”లో జమ్మికుంట పట్టణంలోని మిలీనియం స్కూల్ మరో మైలురాయిని దాటిందని న్యూ మిలీనియం స్కూల్స్ అధినేత, చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... ప్రముఖ విద్యా సంస్థ లీడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రైవేటు పంక్షన్ హాల్ నిర్వహించిన ఈ అవార్డుల్లో, సంస్థ రూపొందించిన కరికులాన్ని అత్యుత్తమంగా విశిష్ట ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక “శిక్ష అవార్డ్స్” ని లీడ్ యాజమాన్యం నుండి పాఠశాల ప్రిన్సిపాల్స్ స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ విజయానికి ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల సమిష్టి కృషే కారణమని తెలిపారు. అంకితభావం, క్రమశిక్షణ, నాణ్యమైన బోధన విధానాల వల్లే ఈ గౌరవం సాధ్యమైందని పేర్కొన్నారు. “కాలానుగుణంగా మారుతున్న విద్యా విధానాలను అనుసరిస్తూ, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.మిలీనియం స్కూల్ ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి దిశగా కృషి చేస్తూ, ఆధునిక బోధన పద్ధతులను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ అవార్డు స్కూల్ నాణ్యతకు, బోధనలో ఉన్న ప్రతిభకు మరో గుర్తింపుగా నిలిచిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని విజయాలు సాధించి విద్యారంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ తో పాటు ప్రిన్సిపల్స్ వరుణ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.



## రామగిరిలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

**రామగిరి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :**మండలంలోని ఆదివారంపేట, రాజాపూర్ గ్రామాల్లో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేను ఉమ్మడి కరీంనగర్ జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. జిల్లాలోని పట్టణాలు, గ్రామాలను ఎంపిక చేసి ముందుగా సాధారణ వివరాలు సేకరిస్తారని, అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు ప్రతి నెలా ఒకసారి సర్వే నిర్వహించి వివరాలను నమోదు చేస్తామని వెల్లడించారు. మొదటి దశలో కుటుంబ యజమాని వివరాలు, సభ్యుల విద్యా అర్హతలు, చదువు మానేసిన వారు, ఉన్నత చదువులు, వృత్తి విద్య కోర్సులు, ఉద్యోగం, స్వయం ఉపాధి వంటి అంశాలను నమోదు చేస్తారు. సర్పంచులు ఇల్లందుల సంజీవ్, పుల్లెల భాగ్యలక్ష్మికొమురయ్య, పంచాయతీ కార్యదర్శులు మెండే వేణుగోపాల్, దాసరపు కిరణ్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరైన సదుపాయాలు కల్పించాలి

**బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్,**



**ఎండపల్లి, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో వీస్తున్న వడగాలులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు లేకుండా తగిన సదుపాయాలు కల్పించాలని ఎండపల్లి మండల బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. ఎండల తీవ్రత వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్య తూకం రోజు ఉదయం 11 లోపు తర్వాత సాయంత్రం 4 గంటల తర్వాత తూకం వేయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తాకిడికి రైతులు వేచి చూడకుండా కేంద్రాల నిర్వహకులు కొనుగోలు టోకెన్ విధానం తో పారదర్శకంగా నిర్వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో రైతులు వడదెబ్బకు గురైతే ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు,




## మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చాలి

**టీజీఈ జెఏసి ఆధ్వర్యంలో ఉద్యోగుల పోరుబాట**

**చొప్పదండి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చొప్పదండి మండల తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లు,కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ సిబ్బంది నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.టీజీఇ జెఏసి జిల్లా కో చైర్మన్ ముల్కల విజయ్ కుమార్,డిటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు కానీగంటి రాజమౌళి,పిఆర్టియు రాష్ట్ర బాధ్యులు ఆనందం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల్లో డిఏలు చెల్లిస్తామని,ఆరు నెలల్లో రెండవ పిఆర్సి ని అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ 30 నెలలు గా అమలుకు నోచుకోలేదన్నారు.ప్రజా ప్రభుత్వంలో సైతం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఎదురుచూపులేమిగిలాయన్నారు.పిఆర్సి కమిటీ కాలం పూర్తయినందున మరోసారి పొడగించకుండా 51శాతం ఫిట్మెంట్తో జూన్ రెండు లోపు అమలు చేయాలని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలన్నారు. పెండింగ్ బిల్లుల కోసం నెలకు 700 కోట్లు విడుదల చేసినప్పటికీ ఎక్కువ మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండడంతో ఏక మొత్తంగారూ. 1300 కోట్లు విడుదల చేయాలన్నారు. శ్రీనివాస చారి, వెంకటేశ్వరరావు,రామ్ రెడ్డి బాల్రెడ్డి,అంజయ్య,టిపిటిఎఫ్ బాధ్యులురామ స్వామి,శ్రీనివాస్,ఉమాదేవి, టిఆర్టిఎఫ్ గంగాధర్,ఎల్లయ్య,పిఈటి అసోసియేషన్ బాధ్యులు కృష్ణ,చంద్రశేఖర్,ఎస్జీటీ యూనియన్ బాధ్యులు శాంతికిరణ్,రవి,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ నుండి అశోక్,శ్రీనివాస్,శ్రీకాంత్,వీరేశం, టిజీవో, టీఎన్జీవో బాధ్యులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్మెంట్ - ప్రిపరేషన్

## ఆఫ్ ఎగ్జామ్స్ పై ఎక్స్టెన్షన్ లెక్చర్

**గంభీరావుపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీ గజానంద్ లెక్చరర్ ఇన్ హిందీ ఆధ్వర్యంలో డాక్టర్ యెలగొండ ఆంజనేయులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల గంభీరావుపేట మరియు ప్రముఖ సైకాలజిస్ట్ విద్యార్థిని విద్యార్థులకు ఎక్స్టెన్షన్ లెక్చర్ ఆన్ స్ట్రెస్ మేనేజ్మెంట్ ప్రిపరేషన్ ఆఫ్ ఎగ్జామ్స్నిర్వహించారు.విద్యార్థినీ, విద్యార్థులు రాబోయే ఎగ్జామ్స్ లో ఎలాంటి మెలకువలతో ప్రిపరేషన్ సాగించాలి, ఎగ్జామ్స్ రాసేటప్పుడు ఏ విధంగా రాస్తే ఎక్కువ మార్కులు వచ్చే అవకాశం ఉంటుంది, ఏకాగ్రతతో ఎన్నిసార్లు ఎలా చదవాలి, అత్యుత్తమ మార్కులతో ఎలా రాణించవచ్చును తదితర విషయాలపై తగు ఉదాహరణలతో వివరి ంచారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాపారావు లెక్చరర్ ఇన్ తెలుగు, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ అనిల్, రికార్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, విద్యార్థులు తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## సోలార్ పవర్ ప్లాంట్ పరిశీలించిన నాబార్డ్ అధికారులు

**మంథని, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**మంథని మండలం గుంజపడుగు గ్రామ శివారులో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రూ.3.40కోట్ల వ్యయంతో పిఎం కుసుమ్ పథకం ద్వారా ఏర్పాటు చేసిన 1 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ ను శుక్రవారం ముంబై నుంచి వచ్చిన నాబార్డ్ అధికారులు పరిశీలించారు. సోలార్ ప్లాంట్ లో త్వరలో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా శరవేగంగా పనులు చేపడుతున్నట్లు సంఘ కార్యదర్శి మామిడాల





అశోక్ కుమార్ అధికారులకు వివరించారు. ఈ పవర్ ప్లాంట్ లో రోజుకు 5వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగనుందని అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, పలువురు నాబార్డ్ అధికారులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు .

## మండల నూతన వ్యవసాయ అధికారిగా మమత

**చొప్పదండి, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల నూతన వ్యవసాయ అధికారిగా ఎం. మమత నియమితులయ్యారు. ప్రస్తుత వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న వంశీకృష్ణ కరీంనగర్ అర్బన్ కు డిప్యూటేషన్ పై బదిలీ అయ్యారు. కాగా గత ఎనిమిది సంవత్సరాలుగా మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న వంశీకృష్ణ రైతుల అభిమానాన్ని చురగొన్నారు. రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు పనిచేశారు. వంశీకృష్ణ డిప్యూటేషన్ పై బదిలీ కావడం పట్ల రైతులు విచారం వ్యక్తం చేశారు.



# కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- అభివృద్ధి పనులపై విస్తృత సమీక్ష
- నాణ్యత–వేగంపై కఠిన ఆదేశాలు



**బుగ్గారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి ) :** బుగ్గారం మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించిన ఈ పర్యటనలో ఆయన నేరుగా పనుల ప్రదేశాలకు వెళ్లి పరిస్థితులను పరిశీలించడం ప్రాధాన్యత సంతరించుకుంది.అనంతరం బుగ్గారం మండల కేంద్రంలో పర్యటించిన కలెక్టర్, నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు నెమ్మదిగా సాగుతున్నాయని గమనించి, కాంట్రాక్టర్లను హెచ్చరిస్తూ గడువులోగా పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని తెలిపారు. ఆరోగ్య సేవలకు సంబంధించిన నిర్మాణాల్లో ఆలస్యం అస్సలు సహించబోమని స్పష్టం చేశారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం (తహసీల్దార్ కార్యాలయం), గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, మహిళా సంఘ భవనాలు, గ్రామ సమైక్య భవనాల నిర్మాణ పనులను నిశితంగా పరిశీలించారు. ప్రజలకు సేవలు అందించే ఈ భవనాలు సౌకర్యవంతంగా, నాణ్యతతో నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, పనులు ఆలస్యం కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటిస్తూ పనులు పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిల్లుల చెల్లింపులు త్వరితగతిన జరుగుతాయని, పనుల్లో నిర్లక్ష్యం చూపకూడదని సూచించారు. అభివృద్ధి పనుల్లో శాఖల మధ్య సమన్వయం కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజల అభ్యున్నతికి ఉపయోగపడేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలు తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మధుసూదన్ గౌడ్, రఘువరన్, , పంచాయతీరాజ్ డీఈ గోపాల్, తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో వాసవి, ఏపీఎం రమాదేవి, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. అలాగే సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు హాజరయ్యారు.



## అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు,

### ఆకట్టుకుంటున్న అన్నప్రాసన కార్యక్రమం

**ఎండపల్లి, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి :**పోషణాపక్షోత్సవాల్లో భాగంగా,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి అంగన్వాడి కేంద్రం 2 లో ఉపాధ్యాయురాలు సిహెచ్ కళ్యాణి ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పిల్లల శారీరక మానసిక ,ఎదుగుదలకు , గర్భధారణ నుండి రెండవ పుట్టినరోజు వరకు ఉండే 1000 రోజుల సమయం అత్యంత కీలకమని, ఈ సమయంలో సరైన పోషకాహారం నిరంతర సంరక్షణ ప్రేమ పూర్వక వాతావరణం భవిష్యత్తు ఆరోగ్యానికి పునాది వేస్తాయని, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ఉప సర్పంచ్ మెరుగు జానీ , మహిళా సంఘాల ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు,గర్భిణీ స్త్రీలు, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు,అలాగే మండలంలోని చర్లపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవంలో భాగంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు పద్మ ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆండాళ్ , సర్పంచ్ పడిదం లావణ్య ఉప సర్పంచ్ అలుగం తిరుపతి విచ్చేసి, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పౌష్టికాహారం ఆరోగ్యకరమైన అలవాట్లపై గర్భిణీ స్త్రీలు చిన్నారులకు పోషకాహారం పరిశుభ్రత తృణధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి, సూపర్వైజర్ ఆండాళ్, ఉపసర్పంచ్ అలుగం తిరుపతి, ప్రధానోపాధ్యాయులు సత్యం,మహిళా సంఘాల ప్రతినిధులు ఆశా కార్యకర్తలు లత రజిత, గర్భిణీ స్త్రీలు, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు,



## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

### ఎమ్మార్వోకు వినతిపత్రం

**కొడిమ్యాల,ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):**దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం టీజీఈ జేఏసి పిలుపు మేరకు కొడిమ్యాల మండలంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ నరేష్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, సీపీఎస్ రద్దు, హెల్త్ కార్డుల మంజూరు వంటి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల జేఏసీ కన్వీనర్ ముల్క శ్రీనివాస్, చైర్మన్ తరిగొప్పుల నరేష్, నాయకులు బూట్ల రాజమల్లయ్య తిరుపతి రెడ్డి,అంజయ్య,అశోక్, రాజు, సంపత్, రాజేశం, మోహన్,పద్మ, విమల, రజిత, అప్రోజ్ జహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ,ఉపాధ్యాయ సమస్యలపై తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నిరసన

### తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత...



**మేడిపల్లి, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మేడిపల్లి మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు ప్రభుత్వం వెంటనే జూన్ 2లోగా పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లులను రెండు విడతలలో చెల్లింపు, మే 1 నుంచి హెల్త్ కార్డుల అమలు, సిపిఎస్ రద్దు, అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.నిరసన అనంతరం ఉపాధ్యాయులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో) కి సమర్పించారు.ఈ కార్యక్రమంలో పీఆర్టియూ మండల అధ్యక్షుడు మల్లేష్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, తపస్ మండల అధ్యక్షుడు మునిందర్, వివిధ సంఘాల మండల అధ్యక్షులు రంగు రమేష్, గోవర్ధన్, టి. నరేందర్ తో పాటు రాజేందర్ రెడ్డి, మల్హల్ రావు, భాస్కర్, నరేష్, రవీందర్, ఆసిఫ్, రవి, అశోక్, నగేష్, వెంకటేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## తాటిపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రానికి శాశ్వత స్థలం కు మోక్షం?

**జగిత్యాల రూరల్, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి శాశ్వత స్థలం కేటాయించాలన్న మహిళా సంఘ నాయకురాలు బక్కశెట్టి నర్సక్క విన్నపంపై రెవెన్యూ యంత్రాంగం వేగంగా స్పందించింది. శుక్రవారం జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్ గ్రామంలో పర్యటించి, కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు అనువైన ఎస్ఆర్ఎస్పి (SRSP) ప్రభుత్వ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ మేరకు గురువారం వారు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించి, శాశ్వత స్థలం కేటాయించాలని కోరారు.మహిళా సంఘాల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన రూరల్ తహసీల్దార్, శుక్రవారం గ్రామంలోని ఎస్ఆర్ఎస్పి కి చెందిన ఖాళీ స్థలాలను సందర్శించారు.ఈ స్థలాల నివేదికనుఉన్నతాధికారులకు పంపి, వీలైనంత త్వరగా ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి, మాజీ సర్పంచ్ నాడెం శంకర్, ఆర్ఐ భూమయ్య,రెవెన్యూ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు నర్సక్క,విఓ హారిక,కారొబార్ కిరణ్ రెడ్డి మరియు గ్రామ,రైతులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు,

### ధర్మపురి సిఐ ఎ. రాం నర్సింహారెడ్డి,



**ఎండపల్లి, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి :**మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని ధర్మపురి సిఐ ఎ. రాం నర్సింహారెడ్డి, హెచ్చరించారు ,వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ఎండపల్లి మండలం రాజారాం పల్లి కూడలి సమీపంలో ధర్మపురి సి ఐ ఆధ్వర్యంలో స్థానిక వెల్గటూర్ ఎస్సై ఉదయకుమార్, సిబ్బందితో కలసి వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి , మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే త్రాగి నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు, వాహన దారులు విధిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడిపితే తల్లి దండ్రుల మీద కేసులు నమోదు చేయబడుతాయని వాహన దారులకు సూచించారు. పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు,

## ఉద్యోగ విరమణ చేసిన సరోజనకు భగవద్గీత ప్రదానం

**భావి జీవితం జాతీయ భావం, ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి* ...**

**రాయికల్ ఏప్రిల్,17 (ప్రజా జ్యోతి)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీపూర్ స్కూల్ అసిస్టెంట్ హిందీ మద్దెల సరోజన గంగారాం ఉద్యోగ విరమణ సందర్భంగా రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ ఘనంగా శాలువా తో సత్కరించి భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో సరోజన మేడమ్ ఎంతో మంది జాతీయభావాలు కలిగిన ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దారని, ఎనలేని సేవలు చేసారని, భావి జీవితం జాతీయత, ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని, జాతీయతే దేశానికి శ్రీరామ రక్ష అని, భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి అదర్శవంతమైనవని, ధర్మో రక్షతి రక్షితః అన్న అచరణాత్మకత కలిగి ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మద్దెల ప్రభాకర్, సుజాత, కస్తూరి శ్రీధర్, సత్యనారాయణ, శరత్ చంద్ర, కవిత, పద్మరాణి, సుచరిత, సింగని హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎఫ్ సెట్ ఆన్లైన్ పరీక్షలు ప్రారంభం



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 17( ప్రజాజ్యోతి ):**విద్యార్థులు పట్టుదలతో చదివి రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తమ భవిష్యత్‌ను గొప్పగా తీర్చిదిద్దుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ పిలుపునిచ్చారు.ఎస్ ఎఫ్ ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో మోడల్ ఎఫ్ సెట్ ఆన్లైన్ పరీక్షలను శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ, విద్యార్థులు రాబోయే ఎఫ్ సెట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రాక్టీస్ కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఆన్లైన్ పరీక్షల ద్వారా విద్యార్థులకు ప్రధాన పరీక్షకు ముందే అనుభవం లభించి, కంప్యూటర్ ఆధారిత పరీక్షలను సులభంగా ఎదుర్కొనే నైపుణ్యం పెరుగుతుందని అన్నారు.విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతూనే, వారి ప్రతిభను వెలికి తీసేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అసంపల్లి వినయ్ సాగర్, జిల్లా కమిటీ సభ్యులు గన్నారపు రాకేష్, రక్షాక్, అంబాల సందేశ్, అక్షయ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## తేజస్వి సూర్య ఎంపీ సభ్యత్వం రద్దు చేయాలి

**సి పి ఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 17( ప్రజాజ్యోతి ):**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్‌తో పోల్చిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై సీపీఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎన్నో అమరవీరుల త్యాగాలతో రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని పార్లమెంట్ సాక్షిగా అవమానించడం తీవ్రంగా ఖండనీయమన్నారు. తేజస్వి సూర్య ప్రసంగాన్ని అడ్డుకోకుండా తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం సిగ్గుచేటని విమర్శించారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులను అమలు చేయకుండా వివక్ష చూపుతోందని ఆరోపించారు. రాష్ట్రానికి చెందిన బీజేపీ నాయకులు ఈ అంశాలపై స్పందించకుండా మౌనం పాటించడం బాధాకరమన్నారు.ఇకపై తెలంగాణ రాష్ట్రంపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. తేజస్వి సూర్య వెంటనే తన వ్యాఖ్యలను తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, పార్లమెంట్ స్పీకర్ ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి ఆయనపై చర్యలు తీసుకోవాలని పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

### నల్ల బ్యాడ్జిలతో ప్రభుత్వ ఉపాధ్యాయుల నిరసన



**ఇల్లంతకుంట ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ లా పి ఆర్ సి మరియు పెండింగ్ సమస్యలపై జాక్టో సంఘాల పిలుపుమేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి మేడమ్ ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి, శ్రీను, దావీదు, శ్రీనివాస్, సంజీవ్, శ్రావణ్ పాల్గొన్నారు.

# పార్టీకి నష్టం చేసే వారు వెళ్లిపోవడం శుభ సూచకం

**సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కడారి మల్లేశం**



**కొడిమ్యాల,ఏప్రిల్ 17,(ప్రజాజ్యోతి):**కాంగ్రెస్ పార్టీ ముసుగులో ఉంటూ పార్టీకి నష్టం చేసే వారు వెళ్లిపోవడం శుభ సూచకమని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కడారి మల్లేశం అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పార్టీని వాడుకొని ఎదిగిన నాయకులే ఇప్పుడు ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం విచిత్రమన్నారు. ఎమ్మెల్యేపై అనవసర ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ఖాదీ బోర్డు అంశంపై పోరాటం చేసింది తామేనని,కేసులు పెట్టింది మాపైనేనని ఏనాడు ఖాదీ బోర్డుపై మాట్లాడలేదని అన్నారు. కొందరు నాయకులు ఎప్పుడూ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించారని ఆరోపించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ, వైస్ చైర్మన్ కొండూరి రాజేష్,సర్పంచులు గడ్డం జీవన్ రెడ్డి,నేరెళ్ల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్,నాయకులు పర్లపల్లి ప్రసాద్,గోల్కొండ రాజు,గాజుల అజయ్,నసీరొద్దిన్,మ్యాకల శ్రీకాంత్,ఏనుగుల తిరుపతి జమల్పూరి రాజేందర్,లింగాల అజయ్,తోకల శ్రవణ్,గుడి రమణ రెడ్డి,మహంకాళి గంగయ్య,జంగ మల్లేశం,రమేష్,కోగురి లచ్చయ్య,బండి లక్ష్మిరాజం,చిలువేరి ప్రసాద్,గుర్రం ప్రవీణ్,కంచర్ల రవి,హుసేన్,నరకుల్ల సాయి,విజయ్,నగేష్,మంద శ్రీనివాస్, నిఖిల్,రంజిత్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారించాలి

**పెద్దపల్లి ప్రతినిధి 17 ఏప్రిల్ ప్రజా జ్యోతి;**
తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల తహసీల్దార్ తూము రవీందర్ పటేల్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా సెక్రటరీ జనరల్ మర్రి శంకర స్వామి, టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఎం. సంతోష్, టీచర్ ఎం. రామస్వామి, కార్యాలయ నాయబ్ తహసీల్దార్ మల్యాల తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ త్రివేణి, గిర్దవర్ రమేష్, మండల సర్వేయర్ లలిత, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జీపీఓల మండల కమిటీ అధ్యక్షులు పి. రాజ్ కుమార్, ఎన్. వినోద్, పుష్పలత, సుమలత, శ్రీనివాస్, సి.హెచ్. ఓదేలు, కంప్యూటర్ ఆపరేటర్లు సతీష్, వేణు తదితరులు

## డిజిటల్ నైపుణ్యాలతో కేజీబీవీ విద్యార్థినులు సిద్ధం

**స్వయం ఉపాధి దిశగా కేజీబీవీ విద్యార్థినుల ప్రయాణం**



**వెల్గటూర్,ఏప్రిల్17 (ప్రజా జ్యోతి న్యూస్):**విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమగ్ర శిక్ష కార్యక్రమం కింద కేజీబీవీ పాఠశాలల్లో వృత్తి శిక్షణ అందిస్తున్నారు.ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించే ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతోంది.కుమ్మరిపల్లి కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన 20 మంది విద్యార్థినులకు ప్రత్యేక అధికారి మోకేన దీపా ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణలో భాగంగా కంప్యూటర్ వినియోగం,వీఎంకే కంప్యూటర్ ట్రైనింగ్,మీ సేవ కేంద్రాల నిర్వహణ,ఐటీ, డిజిటల్ లావాదేవీలు,ఆధార్ సేవలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.సమగ్ర శిక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్న ఈ శిక్షణ విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాల సాధనలో ఎంతో దోహదపడుతుందని తెలిపారు.వొకేషనల్ ట్రైనర్ సంధ్య పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.శిక్షణ పూర్తిచేసుకున్న అనంతరం వారికి ధ్రువపత్రాలు అందజేశారు.విద్యార్థిని సిరి చందన మాట్లాడుతూ... కంప్యూటర్‌లో కీబోర్డ్ వినియోగం,ఐటీ నిర్వహణ, మీసేవ సర్వీసులు,డిజిటల్ లావాదేవీలు,ఆధార్ నమోదు, రైల్వే,బస్ టికెట్ బుకింగ్ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన తెలిపింది.మీసేవ సిటిజన్ లాగిన్ సృష్టించడం కూడా నేర్చుకున్నానని చెప్పింది.



## బహిరంగ సభ విజయానికి కృషి చేయాలి

**బుగ్గారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**ఈ నెల 20న జగిత్యాలలో లక్ష మందితో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయడానికి ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. బుగ్గారం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన ఈ మేరకు సూచించారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఈ నెల 20న బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమం విజయవంతం కావాలంటే బుగ్గారం మండలం నుంచి భారీగా కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు సమయానికి సభ స్థలానికి చేరుకునేలా నాయకులు బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ఇటువంటి బహిరంగ సభలు కీలకమని, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి విస్తృతంగా ప్రజలను తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహేష్, మల్లేశం, రాజేందర్, అబ్దుల్ రహమాన్, గంగాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి ):** ప్రముఖ విద్యావేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతిని పురస్కరించుకొని అల్ఫోర్స్ ఈటెక్నో స్కూల్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాధాకృష్ణన్ భారతదేశానికి విశిష్టమైన సేవలు అందించిన గొప్ప నాయకుడు, తత్వవేత్త అని కొనియాడారు. దేశ తొలి ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా ఆయన ప్రజల శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.ఉపాధ్యాయ వృత్తిని మహత్తరంగా నిలబెట్టి విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని, ఆయన సేవలను గౌరవిస్తూ భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించిందని తెలిపారు. అలాగే ఆయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు.ప్రొఫెసర్‌గా, తత్వవేత్తగా, రాయబారిగా ఆయన చేసిన సేవలు దేశానికి గర్వకారణమని, హిందూ వేదాంతాన్ని పాశ్చాత్య దేశాలకు పరిచయం చేసిన మహానుభావుడని వివరించారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని కృషితో ముందుకు సాగాలని సూచించారు.

# అమృత్ పథకంలో భారీ అవినీతి

- **తక్షణమే విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి**
- **సర్దార్ రవీందర్ సింగ్**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 17( ప్రజాజ్యోతి ):**నగరంలో తాగునీటి సమస్యలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అమృత్ పథకం పేరుతో పైప్‌లైన్ పనుల్లో భారీ అవినీతి జరుగుతోందని మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. మీడియాతో మాట్లాడుతూ ఆయన పేర్కొన్నదేమంటే, నగర ప్రజలకు ప్రాథమిక హక్కైన తాగునీరు కూడా సమయానికి అందించలేకపోతున్న అధికారులు, ఇప్పుడు అమృత్ పథకం పేరుతో కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. పాత డివిజన్లతో పాటు విలీన డివిజన్లలో నీటి సమస్య మరింత తీవ్రమైందన్నారు.తెలంగాణ ఏర్పాటుకు తరువాత మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు అందించేందుకు భారీ మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, తాను మేయర్‌గా ఉన్న సమయంలో వేలాది కనెక్షన్లు ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పైప్‌లైన్లు,ఓహెచ్‌ఎస్ఆర్‌లు ఏర్పాటు చేసినప్పటికీ, మళ్లీ అదే ప్రాంతాల్లో పైప్‌లైన్ పనులు చేపట్టడం వెనుక అవినీతి ఉందని ఆరోపించారు.అమృత్ పథకం కింద పైపులు వేసే పేరుతో రోడ్లను తవ్వి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ, పాత పైప్‌లైన్లను కొత్తగా చూపిస్తూ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. రూ.16.77 కోట్ల పనులపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. నగరానికి రోజూ రావాల్సిన నీరు రెండు రోజులకు ఒకసారి, అది కూడా కేవలం 20 నిమిషాలపాటు మాత్రమే అందుతుండడం పాలన వైఫల్యానికి నిదర్శనమన్నారు. మానేరు డ్యామ్‌లో నీటి మట్టం తగ్గుతున్నప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యమని పేర్కొన్నారు.ఇప్పటికే ఉన్న మిషన్ భగీరథ ఇంటర్ కనెక్షన్‌ను వినియోగించకుండా కొత్త పనుల పేరుతో నిధులు ఖర్చు చేయడం వెనుక అసలు ఉద్దేశ్యాన్ని ప్రశ్నించారు. ప్రజల పన్ను డబ్బును దుర్వినియోగం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.ఈ విషయంపై కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అవినీతి నిరూపితమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.నగర ప్రజలు తమ హక్కుల కోసం ప్రశ్నించాల్సిన అవసరం ఉందని, ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని సర్దార్ రవీందర్ సింగ్ స్పష్టం చేశారు.

36 చెట్ల నరికిన ఇద్దరు వ్యక్తుల కు

## 2000 జరిమానా విధించారు

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలం ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ నీడనిచ్చే 36 చెట్లను లక్షలాది రూపాయలు ఇచ్చింది గత ఆరు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ నీళ్లు పోసి పెంచుతున్న చెట్లను పోతిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన చెన్నమనేని నర్సయ్య చిన్నమేమి రాజు లింగయ్య ఇలాంటి అనుమతులు లేకుండా ఏదేచ్ఛగా చెట్లను నరికి వేశారు. గ్రామపంచాయతీ విషయానికి తీవ్రంగా పరిగణించి ఇద్దరు వ్యక్తులను కు 2000 రూపాయల జరిమానా విధించింది. యధావిధిగా చెట్ల రక్షించే బాధ్యతను అప్పజెప్పింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):**నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతగానో అండగా ఉంటుందని తెలిపిన యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు. దేశాయిపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు రాజిరెడ్డి ఆధ్వర్యంలో దేశాయిపల్లె గ్రామానికి చెందిన గట్టు రమ్యశ్రీతిరుపతి కి (19000)వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకి స్థానిక నాయకులతో కలిసి అందచేశారు. ఈ కార్యక్రమంలో కంకణాల రమేష్,సిరిసిల్ల దేవయ్య,రమేష్,కంకణాల తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి,గడ్డమీది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లుల కోసం ఉద్యోగుల నిరసన

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 17( ప్రజాజ్యోతి):**
రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ ఎలుసాని ప్రవీణ్, కో చైర్మెన్ సమర సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్లులు, పిఆర్సి ఈహెచ్ఎస్ ఉద్యోగుల సమస్యలకోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిశీలకులుగా వచ్చిన రాష్ట్ర లెక్చరర్ల ఫోరం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు ఇవ్వవలసిన రెండో పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న అన్ని డిఏ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలు ప్రభుత్వం త్వరగా మంజూరు ఇవ్వాలన్నారు. లేని ఎడల ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్యన దూరం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఉద్యోగుల హెల్త్ కార్డులను వెంటనే పూర్తి




చేయాలని, సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంలో ఇట్టి విషయాన్ని మేనిఫెస్టోలో పొందుపరిచిన సంగతిని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల సుదర్శన్, జిల్లా టీ జి ఓ కార్యదర్శి సయ్యద్ జబి, శ్రీకాంత్, రియాజ్, సాగర్, అన్ని సంఘాల యూనియన్ బాధ్యులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ధర్నా కార్యక్రమం అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ G. నగేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

# త్రాగునీరు రాక ఇబ్బంది పడుతున్న వార్డు ప్రజలు

**బగంభీరావుపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)**
గంభీరావుపేట మండల కేంద్రంలోని రెండో, మూడు వార్డులకు సంబంధించిబోరు మోటర్ కాలిపోవడంతో మోటర్ మెకానిక్ షాప్ కు తరలించి 15 రోజులు అవుతున్న పట్టించుకోని వార్డు సభ్యులు మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రెండో వార్డ్ మరియు మూడో వార్డు ప్రజలకు ఆ బోరు యొక్క నీరు లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారు. 15 రోజులు క్రితం బోరు మోటర్ కాలిపోయి రిపేరుకు తరలించి 15 రోజులు అవుతున్న ఇప్పటివరకు వార్డ్ సభ్యులు పట్టించుకోవడం లేదు అని కొందరు వార్డు ప్రజలు అంటున్నారు. ప్రజలు వార్డు సభ్యులను అడగగా, బోరు ప్రెస్సింగ్ చేయించేది ఉందని, అందుకే బోరు మోటర్ బిగించడం లేట్ అవుతుందని అన్నారు.. రెండో వార్డ్ సభ్యుడు చిలుక ప్రశాంత్ మూడో వార్డు సభ్యుడు ఏగ దండి స్వామి ని వివరణ కోరగా రెండో వార్డ్ లోని చిలుక వెంకటి ఇంటి వద్ద మరియు మూడో వార్డు హనుమాన్ గుడి టెంపుల్ వద్ద బోరు ప్రెస్సింగ్ చేసేది ఉందని ఈవో వినీల్ కుమార్ రెడ్డి కి దృష్టికి తీసుకువెళ్లగా




నాలుగైదు రోజులలో మీటింగ్ పెట్టి మీటింగ్లో తీర్మానం చేయించి రెండు మూడు వార్డులోని బోరు ప్రెస్సింగ్ చేపిస్తానని చెప్పాడని వార్డు సభ్యులు తెలిపారు.



## చలివేంద్రం ప్రారంభం

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ పూర్ బస్టాండ్ ప్రాంతంలో ప్రజల దాహార్తిని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ అంది సుభాష్ ప్రారంభించాడు. వేసవి కాలం దృష్ట్యా తీవ్రమైన ఎండలు ప్రయాణించే ప్రయాణికుల కోసం బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రతి సంవత్సరము నిర్వహిస్తారని కార్యదర్శి సంపత్ కుమార్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దేవేందర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాలకవర్గం పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 17( ప్రజాజ్యోతి )**

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబసమేతంగా వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు.ఇటీవల సుడా చైర్మన్ కూతురు వివాహం జరిగిన విషయం తెలిసిందే నూతన వధూవరులతో కలిసి శుక్రవారం ఉదయం శ్రీవారిని ప్రోటోకాల్ బ్రేక్ దర్శనం చేసుకున్నారు.




## సందీపని ప్లే స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ధర్మారం,ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి న్యూస్):**సందీపని ప్లే స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిన్నారులు విద్యలో మరో మెట్టుకు చేరిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధ్యాగేటి ఉదయ్,ఉప సర్పంచ్ మల్లేశం హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కరస్పాండెంట్ పుస్కూరు రామారావు,హెడ్ మాస్టర్ పాములపాటి శ్రీనివాస్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు నృత్యాలు,పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు.విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలు తల్లిదండ్రులను,అతిథులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.

ఉద్యోగుల సమస్యల

## పరిష్కారానికి వినతి పత్రాల కార్యక్రమం

**తంగళ్ళపల్లి ఏప్రిల్17 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఉద్యోగ సంఘాల ఆధ్వ ర్యంలో ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాల్లో విన తిపత్రాల సమర్పణ కార్యక్రమాలు చేపట్టారు. తహసీల్దార్ ముందు మధ్యాహ్నం 1 గంటకు వినతిపత్రాల కార్యక్రమం నిర్వహించనున్నా రు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం జరుగు తున్న అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొని విజ యవంతం చేయాలని సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

# పెద్దపల్లి మండలం ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్షిప్‌లో జిల్లాలో టాప్

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 17 ప్రజా ఈ:** పెద్దపల్లి జిల్లా స్థాయిలో నిర్వహిం చిన ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ఛాం పియన్షిప్‌లో పెద్దపల్లి మండలం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా లోనే మొదటి స్థానంలో నిలిచింది. మండలంలోని మొత్తం 17 పా ఠశాలలు ఈ ఛాంపియన్షిప్‌ను సాధించడం విశేషంగా నిలిచింది. బాయ్స్ కాంప్లెక్స్ పరిధిలోని మూడు పాఠశాలలు, అప్పన్నపేట్ కాంప్లెక్స్ పరిధిలోని నాలుగు పాఠ శాలలు, హనుమంతునిపేట కాం ప్లెక్స్ పరిధిలోని నాలుగు పాఠశాల



లు, రాఘవపూర్ కాంప్లెక్స్ పరిధి లోని ఆరు పాఠశాలలు ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్షిప్‌ను సాధించాయి. జిల్లాలోనే అత్యధికంగా పాఠశాల లు ఛాంపియన్షిప్ సాధించడం పట్ల మండల విద్యాధికారి సురేందర్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండలంలోని అన్ని పాఠశాలలు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో మరింత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. ఛాంపియన్షిప్ సాధించిన కాంప్లె క్స్ ప్రధానోపాధ్యాయులు మరియు ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు ఆయన అభినంద నలు తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ ప్రధానోపా ధ్యాయులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాల్గొని వి జేతలను అభినందించారు.



## ప్రభుత్వాధికారుల డిమాండ్ల సాధనకై నిరసన

మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చాలి

**గంభీరావుపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున మండల తాసిల్దా ర్ ఆఫీస్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని కన్వీనర్ తాసిల్దార్ మారుతి రెడ్డి చైర్మన్ బోయన్న గారి నారాయణ, ఎంపీడీవో రాజేందర్ ,టిఆర్టిఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తె లియచేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యాను ఫెస్టోలో తెలిపిన హామీలన్నింటినీ నెరవేర్చాలని ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు ప్రభుత్వము వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడం శోచనీయమన్నారు ఇప్పటికైనా వెన్వెంటనే స్పందించి 51% తోటి పిఆర్సి అమలు చేయాలి సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ని అమలు చేయాలి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించుటకు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో పెద్ద మొత్తంలో టీచర్లు, ఉద్యో గులు, పెన్షనర్లు ప్రభుత్వ సిబ్బంది, పాల్గొన్నారు.



## డ్రైవర్లతో రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించిన ఎస్ఐ ప్రవీణ్

**ధర్మారం,ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆటో,టాక్సీ,గూడ్స్ వాహన డ్రైవర్లు మరియు ప్రజలకు రోడ్డు భద్ర తపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ధర్మారం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ 108 అంబులెన్స్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే అత్యంత కీలకమైన గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదం జరిగిన మొదటి గంటలోనే గాయపడిన వారికి సరైన వైద్య సహాయం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు.108 అంబులెన్సు సేవలను వెంటనే వినియోగించుకోవా లని సూచించారు.అలాగే డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వేగం నియంత్రణ,హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం వంటి భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.అనంతరం పాల్గొ న్న డ్రైవర్లు,ప్రజలతో రోడ్డు సేఫ్టీపై ప్రతిజ్ఞ చేయించారు.

## తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తే సహించేది లేదు

కూరగాయల కొమురయ్య ఆగ్రహం

**వేములవాడ,ఏప్రిల్,17:ప్రజాజ్యోతి** పార్ల మెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన అనుచిత వ్యాఖ్యలను రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య తీవ్రంగా ఖండించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం మూడున్నర కోట్ల ప్రజలు చేసిన ప్రాణత్యాగాలను, పోరాటాన్ని కించపరి చేలా మాట్లాడటం బీజేపీ అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచినా, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నా.. రాష్ట్ర గౌరవాన్ని సభలో తాకట్టు పెట్టడం సిగ్గుచేటు. సొంత రాష్ట్రంపై విషం చిమ్ముతుంటే చోద్యం చూడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం.నాడు ప్రధాని మోదీ మొదలుకొని నేడు తేజస్వి సూర్య వరకు బీజేపీ అగ్రనాయకత్వం తె లంగాణపై నిరంతరం వివక్ష చూపుతూనే



ఉంది. విభజన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు ఏకంగా రాష్ట్ర ఏర్పాటునే అవమా నించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు.అవగాహన రాహిత్యంతో అభ్యం తరకర వ్యాఖ్యలు చేసిన ఎంపీ తేజస్వి సూర్యను వెంటనే పదవి నుండి తొలగించా లని ఆయన డిమాండ్ చేశారు."ఇప్పటికైనా బీజేపీ నాయకులు తమ తీరు మార్చుకోవా లి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా పార్లమెంటులో మాట్లాడితే, రాష్ట్ర ప్రజలు మీ పార్టీని బొంద పెట్టి, ఊరుమ్మడి నుంచి తరిమికొట్టడం ఖాయం," అని కొమురయ్య హెచ్చరించారు.



## విశ్వహిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

**వేములవాడ ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి:** వేములవాడ పట్టణంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 19వ తేదీ ఆదివారం సాయంత్రం నిర్వహించనున్న విశ్వహిందూ సమ్మేళ నాన్ని విజయవంతం చేయాలని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ పిలుపు నిచ్చింది గురువారం సాయిబాబా ఆలయ నికి విచ్చేసిన విశ్వహిందు పరి షత్ ప్రతినిధులు గడప కిషోర్ రావు శ్యాంసుందర్లను ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానిం చారు విశ్వహిందూ సమ్మేళనంలో సాయిబాబా ట్రస్ట్ సభ్యులను భాగస్వామ్యం చేసి సందుకు వరాల దేవయ్య కృతజ్ఞత తెలియజే శారు మన సం స్కృతి మన సంప్రదాయము మన దేవతలు మన హిందూ మతము కాపాడుకోవాల్సిన బాధ్యత మన హిందువులు అందరి పైన ఉన్నది ప్రజలందరూ హాజరుకావాలని కోరనైనది

# ప్రమాదాల్లో 'గోల్డెన్ అవర్' ప్రాణ రక్షణకు కీలకం

- ప్రాణ రక్షణకు తొలి గంట కీలకం
- ఎస్సై తాడవేని శ్రీనివాస్

**రామగిరి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాల తర్వాత తొలి గంటను సమర్థంగా వినియోగించగలిగితే ప్రాణా లను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ పేర్కొన్నారు. సెంటినరీ కాలనీ లోని వీటీసీ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహిం చిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం లో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే సమీపంలో




ఉన్నవారు స్పందించి బాధితులకు తక్షణ వైద్య సహాయం అందేలా చూడటం అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు. ఆలస్యం జరిగితే చిన్న గాయాలే ప్రా ణాపాయానికి దారితీసే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.ముఖ్యంగా సాయంత్రం సమయాల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వా హనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం వంటి ప్రాథమిక భద్రతా చర్యలు నిర్లక్ష్యం చేయడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతివేగం, మొబైల్ వినియోగం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొ న్నారు. ట్రాఫిక్ నియమాలు కచ్చితం గా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు ఉపయుక్తమయ్యే సీపీఆర్ విధానంపై కూడా శిక్షణ ఇచ్చారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపు అవసరమ ని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాలను నియంత్రించ వచ్చని ఎస్సై శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తం దివ్య, బేగంపేట్ వైద్యాధికారి ప్రదీప్ కుమార్, వీటీసీ మేనేజర్ సుజిత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడా తిరుపతిని సన్మానించిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి

**తిమ్మాపూర్ ఏప్రిల్ 17 (ప్రజా-జ్యోతి)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామా నికి చెందిన గూడా తిరుపతి ని శు క్రవారం రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ లో తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా తిరుపతి ని శాలువాతో సన్మానించి బహుమతి ఇవ్వడం జరిగింది.



# రోడ్డు భద్రత..అందరి బాధ్యత

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 17,ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో హత్యల కంటే రోడ్డు ప్రమాదాలే భయంకర రూపం దాల్చాయని తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కరీంనగర్‌లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది హత్యల వల్ల 800 మంది మృతి చెందగా,రోడ్డు ప్రమాదాల్లో ఏకంగా 7,500 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.వార్డు సభ్యుడి నుంచి ముఖ్యమంత్రి వరకు అందరూ ఇందులో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు.



**హెల్మెట్ లేకపోతే ప్రాణం గాల్లోకి...**

జిల్లాలో జరిగే ప్రమాదాల్లో 70 శాతం మరణాలు ద్విచక్ర వాహనదారులవేనని వెల్లడించారు.బైక్‌పై వెళ్తున్న వారు మాత్రమే కాదు వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు. స్ట్రాప్ పెట్టుకోకపోతే ప్రమాద సమయంలో హెల్మెట్ ఎగిరిపోయి ప్రాణాపాయం తప్పదని హెచ్చరించారు.

**సీట్ బెల్ట్ లేకపోతే ఎయిర్‌బ్యాగ్ కూడా పనికిరాదు..**

కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించకపోతే ఎయిర్‌బ్యాగ్‌లు కూడా రక్షణ ఇవ్వవని తెలిపారు. ప్రమాద సమయంలో వాహనం బయటకు ఎగిరిపోకుండా కాపాడేది సీట్ బెల్ట్ మాత్రమేనన్నారు.

**డ్రంక్ అండ్ డ్రైవ్... కుటుంబాల్ని రోడ్డున పడేస్తోంది..**

మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్‌లో వెళ్లడం, ఓవర్ కాన్ఫిడెన్స్‌తో డ్రైవింగ్ చేయడం వల్ల ఎన్నో కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితికి చేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు తప్పవు...**

లైసెన్స్ లేకుండా మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు.పిల్లల ఒత్తిడికి లోనై వారి ప్రాణాలతో ఆటలాడవద్దన్నారు.

**డిఫెన్సివ్ డ్రైవింగ్ తప్పనిసరి...**

స్కూల్స్, గ్రామ జంక్షన్ల వద్ద వేగం తగ్గించాలని, పాదాచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రోడ్డు దాటే వారు వాహనాలు వచ్చే దిశను ఎదురుగా చూసుకుంటూ నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 'అరైవ్ అలైవ్' స్కై బెలూన్,పోస్టర్లు,పాట సీడీని ఆవిష్కరించారు.హెల్మెట్లు పంపిణీ చేశారు. పాల్గొన్న వారితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రహవీర్,ఉచిత వైద్యం,హిట్ అండ్ రన్ పరిహారం వంటి పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 600 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ప్రమాద మరణాలను 16 శాతం తగ్గించగలిగామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని,డి ఎం హెచ్ ఓ వెంకటరమణ,ఎం వి ఐ చక్రవర్తి,ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్,అడిషనల్ డీసీపీ వెంకటరమణ తో పాటు ఇతర అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లీడ్ బ్యాంక్ మేనేజర్‌తో రైతుల సమావేశం

**రామగిరి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) :**

మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, తహసీల్దార్ పర్నింది సుమన్ ఆధ్వర్యంలో మేడిపల్లి రైతులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు బ్యాంకర్‌లను రైతుల వద్దకు పంపించి, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటులో భాగంగా రామగిరి ఖిల్లా పరిధిలోని మేడిపల్లి శివారులో సుమారు 200 ఎకరాల వ్యవసాయ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో, ప్రభావిత రైతులు తమ సమస్యలు, అవసరాలను అధికారుల ముందుంచారు. ముఖ్యంగా రైతులకు షూరిటీ లేకుండా రూ.10 లక్షల వరకు రుణాలు మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని బ్యాంక్ అధికారులను కోరారు. మంగళవారం లోపు రైతులు తమ పూర్తి వివరాలు, డిమాండ్లు లిఖిత పూర్వకంగా అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కొత్తరా.మురళి, పెద్దపల్లి బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, రామగిరి ఆర్ఐ కె.మహేష్, పంచాయతీ కార్యదర్శి గంగుల.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వేరే దేశంల లో నూతన విద్యావి ధానం పరిశీలన

రామగిరి స్వరాజ్యలక్ష్మి.

**వేములవాడ,ఏప్రిల్,17:ప్రజాజ్యోతి** వేములవాడ నియోజకవర్గం లోని చందుర్తి మండలం తిమ్మా పూర్ ఏం పిపిఎస్ పాఠశాల ఉపా ధ్యాయులు రామగిరి స్వరాజ్య లక్ష్మి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఎంతో ప్రతి ష్టాత్మ కంగా చేపట్టినటు వంటి టీచర్స్ ఎక్స్పోజర్ మరియు ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంకు ఎంపిక అయింది ముఖ్య ఉద్దేశం మన రాష్ట్రంలోని ఉపాధ్యాయు లను కొంతమందిని సెలెక్ట్ చేసి వీరిని ప్రపంచంలోనే అత్యంత ఉత్త మమైన విద్యా విధానం కలిగిన టువంటి దేశాలుగా చెప్పుకుంటు న్నటువంటి నాలుగు దేశాలు అవి ఒకటి ఫిన్లాండ్, జపాన్ , సింగపూ ర్ మరియు వియత్నం. మన రా ష్ట్రఉపాధ్యాయబృందాన్నిపంపించి అక్కడ విద్యా విధానంపై అవగాహన కల్పించి అక్కడ విషయా లపై పూర్తి అవగాహనతో తిరిగి వచ్చిన బృందాన్ని తిరిగి మన రా ష్ట్రంలో అమలుపరిచే విధంగా చే యడం ఈ కార్య క్రమం ముఖ్య ఉ ద్దేశం.

ఈ కార్యక్రమానికి సంబంధించి అక్టోబర్(2025) నెలలో ఉపా ధ్యాయుల ను జిల్లాల వారీగా ఎంపిక చేయడం జరిగింది వారికి కనీస అర్హతలుగా 55 సంవత్సర ముల వయసులోపు వారై ఉండా లి 10సంవత్సరముల సర్వీస్ కలిగి బెస్టు ప్రాక్టీస్ చేసిన వారిని ఎంపిక చేయాలని నిబంధనలు కొన్ని పెట్టారు.



అందులో భాగం గా మన రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎంపీపీఎస్ తిమ్మాపూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు రామగిరి స్వరాజ్య లక్ష్మి సెకండరీ గ్రేడ్ టీచర్ SGT కేటగిరిలో జిల్లా నుండి ఏకైక ఉ పాధ్యాయురాలుగా ఎంపిక అవటం జరిగింది.

ఈనెల ఏప్రిల్ 18 నుండి 25 వరకు మొదటి బృందంగా 28 మంది ఉపాధ్యాయులను 12 మంది ఎస్సీఈఆర్టీ మరియు D SE నుండి కలుపుకొని 40 మంది బృందం మొట్టమొదటిగా ఫిన్లాం డ్ దేశం పర్యటించనున్నారు. ఈ బృందం 18 నుండి 25 వరకు ఫి న్లాండ్ దేశంలో పర్యటించి వస్తారు. మొట్టమొదటిగా వెళుతున్న బృందంలో ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా SCERT డైరెక్టర్ రమేష్ కూడా వెళ్ళడంతో ఈ పర్యటన ప్రత్యేకతను సంతరిం చుకున్నది అని చెప్పుకోవచ్చు. మేడం గారు 20 సంవత్సరము లు పైబడిన ప్రాథమిక స్థాయి ఉ పాధ్యాయురాలుగా పనిచేస్తున్న అనుభవం. వారు డి ఆర్ పి గా ( డిస్టిక్ రిసోర్స్ పర్సన్) గా మ్యా థమెటిక్స్ గణితము నందు గత పది సంవత్సరములుగా పని చే సిన అనుభవం ఉన్నది. ప్రాథమిక స్థాయి టీచర్స్ హ్యాండ్ బుక్స్ వర్క్ బుక్స్ రైటర్గా అను భవం ఉన్నది. సర్కిల్ ప్రోగ్రాం అని ఒక ప్రత్యేకమైన ప్రోగ్రాంలో లైవ్ ప్రోగ్రాం చేశారు. వారికి దొరి కిన అరుదైన గొప్ప అవకాశం 20 2526 విద్యా సంవత్సరంకు గాను సెప్టెంబర్ నెలలో న్యూఢిల్లీ లో జరిగినటువంటి జాతీయ స్థా యి NCERT నూతన విద్యా వి ధానం NEP 2020లో భాగంగా CCRT పప్పెట్రీ ట్రైనింగ్ కి మన రాష్ట్రం తరపున SCERT ఎంపిక పంపి న బృందంలో మేడంగారు మన జిల్లా నుంచి వెళ్లిన ఏకైక ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయు రాలు తెలంగాణ రాష్ట్రం ఏర్ప డిన 12 సంవత్సరా లు దాటిన తరువాత మొట్టమొ దటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్ర మం టీచర్ ఎక్సపోషర్ విజిట్ అండ్ ఎడ్యుకేషన్ ఎక్స్చేంజి ఉ మ్మడి రాష్ట్రంగా ఉన్నప్పు డు ఇటువంటి కార్యక్రమాలు ఉండేవి. . విద్యాశాఖలో భాగంగా ఈ ""టీచర్స్ ఎక్స్పోజర్ మరియు ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం"" ఒకటి ప్రధానమైనది. రామగిరి స్వరాజ్యలక్ష్మి ఎంపిక కాబడటం పై పలువురు ఉపాధ్యాయినీ ఉ పాధ్యాయులు సంతోషంతో హర్షం వ్యక్తపరిచారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల గ్రామాలలో తిమ్మాపూర్, గొల్ల పల్లి, మద్దిమల్ల, బొప్పాపూర్ ,ఎల్లారెడ్డిపేట రైతులు ధాన్యం కళ్ళల్లోకి వరి ధాన్యాలు తీసుకువస్తున్నారు అకాల వర్షానికి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని అలాగే ఎండ తీవ్రత పెరిగినందున రైతుల వడ దెబ్బ తలిగే అనారోగ్య పాలయ్యే అవకాశాలు ఉన్నందున వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని తిమ్మాపూర్ సహకార సంఘం మాజీ డైరెక్టర్ పెంజర్ల నారాయణ యాదవ్ రైతులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



## గొప్ప గురువు రాధాకృష్ణన్ వికుర్తి లక్ష్మినారాయణ

**వేములవాడ,ఏప్రిల్,17:ప్రజాజ్యోతి** :భారతీయ తత్వవేత్త, గొప్ప విద్యావేత్త మరియు మొదటి ఉపరాష్ట్రపతి ( 195262), రెండవ రాష్ట్రపతి (196267)గా పనిచేసిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ 51వ, వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలను పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. చెప్పిన రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5న (జన్మదినం) ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటామని, ఆయన 150 కి పైగా రచనలు చేశారని, మైసూర్, కలకత్తా విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ గా పనిచేసి, తత్వశాస్త్రంలో భారతీయతను బోధించారని, 1962 నుండి 1967 వరకు భారతదేశ రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారని, రాధాకృష్ణన్ జన్మదినమైన సెప్టెంబర్ 5న ఆయన గౌరవార్థం దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారని, 'ఇండియన్ ఫిలాసఫీ', 'ది హిందూ వ్యూ ఆఫ్ లైఫ్'వంటి 150కి పైగా ప్రభావవంతమైన పుస్తకాలు రాశారని, భారత ప్రభుత్వం ఆయనకు 1954 లో అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ను ప్రధానం చేసిందని, విశ్వవిద్యాలయ కమిషన్ అధ్యక్షుడిగా ఉన్నత విద్యారంగ అభివృద్ధికి కృషి చేశారని, రాధాకృష్ణన్ కూడా అందరిలా జన్మించినా స్వశక్తితో ,అసాధారణ ప్రజ్ఞా పాటవాలతో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారని, సర్వేపల్లి ది కొని తెచ్చుకున్న గౌరవం కాదు, కొలిచి తెచ్చుకున్న గౌరవం అని, వృత్తిరీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా ఆయన్ని వరించిందని, ఏ పనిలోనైనా నిబద్ధత కలిగి ఉండాలని ఆయన జీవితం మనకు పాఠంగా చెబుతుందని, సర్వేపల్లి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.

# విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**రెండేళ్లుగా ఎదురు చూస్తున్నామని ఆవేదన**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) :**విఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజర్లు కోరారు. 2020 సెప్టెంబర్ 9న అసెంబ్లీలో విఆర్ఎలకు పేస్కేల్‌తో పాటు వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక సమ్మె పోరాటాల అనంతరం ప్రభుత్వం జీఓ నెం.81, 85లను జారీ చేసినప్పటికీ, వాటి అమలులో ఆలస్యం జరుగుతోంద ని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్ఎల్లో 16,758 మందిని వివిధ శాఖల్లో సర్దుబాటు చేసినప్పటికీ, మిగతా 3,797 మంది విఆర్ఎల వారసుల కు ఇప్పటివరకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వలేదని తెలిపారు. రెండు సంవ త్సరాలుగా ఆశగా ఎదురుచూస్తున్న కుటుంబాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వాపోయారు.కొందరు అప్పులు చేసి కుటుంబ ఆస్తులు అమ్ముకుని కూడా ఉద్యోగం కోసం ఎదురుచూస్తుం డగా, వడ్డీల భారం పెరిగి పరిస్థితి విషమించిందన్నారు.ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 340 మందికి పైగా విఆర్ఎలు మరణించారని, మరి కొందరు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. పలు మార్లు ముఖ్యమంత్రి, మంత్రులు, ప్ర జాప్రతినిధులను కలిసి విన్నవించిన ప్పటికీ ఎలాంటి సానుకూల స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తక్కువ సంఖ్యలో ఉన్న విఆర్ఎలే రెవెన్యూ పనులను నిర్వ హిస్తున్నారని, రైతుల నుంచి వచ్చిన లక్షలాది దరఖాస్తుల పరిశీలనలో కీలక పాత్ర పోషిస్తున్నామని పేర్కొ న్నారు. అనుభవం ఉన్న వారసుల కు ఉద్యోగాలు ఇస్తే రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని సూచించారు.కావున 61 సంవత్స రాలు పైబడిన విఆర్ఎల స్థానంలో వారి వారసులకు వెంటనే ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేసి, ముఖ్యంగా దళిత, బలహీన వర్గాల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు.

## సామాజిక సేవకుడిని అభినందించిన డీజీపీ శివదర్ రెడ్డి



**గంగాధర ఏప్రిల్ 17:(ప్రజా జ్యోతి):**గంగాధర మండలం మధుర నగర్ గ్రామానికి చెందిన మేడి ప్రసాద్ చొప్పదం డి నియోజకవర్గం జర్నలిస్టుగా వృత్తిని కొనసాగిస్తూ ప్రవృత్తిగా సామాజిక సేవకు మలుచుకున్నాడు. మేడి ప్రసాద్ రోడ్డు ప్ర మాదాలను గమనిస్తే వెంటనే స్పందించి, ప్రాణాపాయంలో ఉన్నవారిని ఆసుపత్రికి చేర్చడం, సకాలంలో పోలీసులకు ప్రమాద సమాచారం అందించి సహాయం అందించడం వంటి అనేక సామాజిక సేవలు చేశారు. ఆయన సేవలను గమనిం చిన పోలీస్ శాఖ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా అరైవ్ అలైవ్ రాష్ట్ర డీజీపీ శివాదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవ్వగా.. డీజీపీ మేడి ప్రసాద్ను అభినందించి, శాలువాతో సత్కరించి, బహుమతిని అందజేశారు.

## హుజురాబాద్ యువకునికి డాక్టరేట్

**హుజురాబాద్, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):**



హుజురాబాద్ పట్టణానికి చెందిన అసి స్టెంట్ ప్రొఫెసర్ దండుగుడం మహేశ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో అడ్వాన్స్ నెట్వర్క్ భద్రతపై చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ ప్రకటించినట్లు ఎస్ ఆర్ యూనివర్సిటీ ఛాన్సిలర్ దీపక్ గార్గ్ తెలిపారు. ఎల్కతుర్తి మండలం అనంతసాగర్‌లోని ఎస్ ఆర్ యూనివర్సిటీలో గురువారం జరిగిన కార్య క్రమంలో పట్టా ప్రధానం చేశారు. నెట్వర్క్ భద్రతా రంగంలో ఎస్ డీఏన్ పరిసరాల్లో నెట్వర్క్ దాడులను గుర్తించడం, నియంత్రించే విధానాలు అనే పరిశోధన అంశంపై డాక్టర్ తాళ్ళపెల్లి సంపత్కుమార్ మార్గదర్శక త్వంలో పీహెచ్ డీ పూర్తి చేశారు. పరిశోధన పూర్తి చేసిన డాక్టర్ మహేష్ కు ఎస్సార్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. నెట్వర్క్ భద్రత, కృత్రిమ మేధస్సు రంగాల్లో ఈ పరిశోధనకు విశేష ప్రాధాన్యం ఉందని, భవిష్యత్ సైబర్ రక్షణ వ్యవస్థల కు ఇది ఉపయోగపడనుందని అధికారులు అభిప్రాయపడ్డారు. పీహెచ్ డీ పూర్తి చేసిన డా.మహేష్, తనకు సహకరించిన అధ్యాపకులు, సహచ రులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మహేష్ కు డాక్టరేట్ రావడం పట్ల పట్టణానికి చెందిన ప్రముఖులు, కుటుంబసభ్యులు, స్నేహి తులు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల్లో ప్రాముఖ్యతపై అవగాహన

**సుల్తానాబాద్, ఏప్రిల్ 17: (ప్రజా జ్యోతి)**



రోడ్డు ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్' ప్రాముఖ్యతపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం 'అరైవ్ అలైవ్' క్యాంపెయిన్‌లో భాగంగా జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించా రు.ఈ సందర్భంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన మొదటి గంటను 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారని తెలిపారు. ఆ సమయంలో క్షతగాత్రులకు తక్షణ వైద్య సహాయం అందిస్తే ప్రాణా లను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ప్రమాదాలను చూసిన వారు భయపడకుండా ముందుకు వచ్చి బాధితులకు సహాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలపై కూడా అవగాహన కల్పించి, హెల్మెట్ ధరణ, సీట్ బెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం వంటి అంశాలను వివరించారు.



## ఉద్యమకారుల ఐక్యతకు చలో హైదరాబాద్ కి పిలుపు..

**జిల్లా అధ్యక్షుడు ఎక్కేటి సంజీవరెడ్డి**

**జమ్మికుంట, ఏప్రిల్17 ( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారులు నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు ఎక్కేటి సంజీవరెడ్డి మాట్లాడు తూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏప్రిల్ 18న హైదరాబాద్ తార్నాకలో జరిగే రాష్ట్ర సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరుకా వాలని పిలుపునిచ్చారు. సమావేశానికి సింహా శ్రీనివాస్ అధ్య క్షత వహించగా, పొన్నం ప్రభాకర్, విజయశాంతి తదితరులు హాజరవుతారని తెలిపారు. ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శం కరయ్య మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం నుండి సమావేశం కు ప్రత్యేక బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జమ్మికుంట పట్టణాధ్యక్షుడు మద్దూరి శంకరయ్య, పాతకాల ఓదెలు,మోతె స్వామి,గద్దం సుదర్శన్,ఇల్లందుల శ్రీని వాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**జమ్మికుంట,ఏప్రిల్17 ( ప్రజాజ్యోతి ):**



హుజురాబాద్ మండలంలోని కందుగుల ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీ ఎంహెచ్ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ఏఎన్ఎంలు సైదా, సుమలత విధులకు గైర్హాజరైనట్లు గుర్తించి, విధి నిర్వహ ణలో నిర్లక్ష్యం వహించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హా జరు విషయంపై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ వారిద్దరికీ నోటీసులు జారీ చేశారు. అనంతరం రోగులకు అందించే మందుల పంపిణీ రికార్డులు, హాజరు పట్టిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది విధులకు కట్టుబడి పనిచేయాల ని,సమయపాలన తో వ్యవహరించాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాజీ సర్పంచ్ కు అండగా గులాబీ సైన్యం



ఇల్లంతకుంట ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని వల్లంపట్ల మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూ య,వెంకటనర్సింహారెడ్డి దంపతులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ తరలించిన విషయం తెలుసుకుని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ వేణురావు, ఒగ్గు నర్సయ్య,మాజీ సర్పంచులు చల్లా నారాయణ కట్ట వెంకట్ రెడ్డి,తిరు పతి రెడ్డి,శ్రీనివాస రెడ్డి,సిద్ధం శ్రీనివాస్ మరియు బీఆర్ఎస్ నాయకులు,వ ల్లంపట్ల గ్రామ ప్రజలతో కలిసి పోలీస్ స్టేషన్ కి వెళ్లి వారికి సంఘీభావం తెలిపి,వ్యక్తిగత పూచీకత్తుపై సాయంత్రం పోలీస్ స్టేషన్ నుంచి బయటికి తీసుకొచ్చారు. నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష పార్టీల సర్పంచ్ లను ఇబ్బందులకు గురిచేస్తుందని ఇలాంటి కక్షసాధింపు చర్యలు మానుకొని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకండి

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి:**

వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాల ల్లో పాలు అల్పాహారం కూడా అందిస్తాము అని తె లుపుతున్నారు పాలు అల్పాహారం దించడం శుభ పరిణామం కానీ మధ్యాహ్న భోజన కార్మికులకు జీతం పెంచి పాలు సంబంధించిన పూర్తి నిత్యవసర వస్తువులు వంట సామాగ్రి పాఠశాలలు ప్రారంభం లోపు ఇవ్వాలి అల్పాహారం పాత పద్ధతిలో కార్మి కులకు డబ్బులు చెల్లిస్తాం రెండు రూపాయలు పాలకు పది రూపాయలు అల్పారానికి అని పాత పద్ధతిలో చేస్తే ఈ పథకం పూర్తిగా విఫలం అవుతుంది ఆరు నెలలకు ఏడు నెలలకు ఒకసారి పాల బిల్లు అల్పాహారం బిల్లులు చెల్లిస్తే కాస్త ఉద్దెర భోజనం కంటే అధ్వాన్నంగా తయారవుతుంది ఇప్పటికే అనేక జిల్లాలలో టిఆర్ఎస్ ప్రారంభించిన అల్పాహారం బిల్లులు సైతం ఇప్పటివరకు చెల్లించ లేని దుస్థితి పాఠశాలలో ప్రారంభానికి ముందే 17వేల రూపాయల గౌరవ వేతనం అల్పాహారం పాలు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన పూర్తి వస్తువులు అంగన్వాడి లాగా సప్లై చేస్తేనే మధ్యాహ్న పోయిన కార్మికులు అందించగలరు లేని పక్షంలో పాఠశాలలు ప్రారంభం నుండే రాష్ట్రవ్యాప్తంగా ని రవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉన్నారని నేను ప్ర భుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రాథమిక విద్యను ప్రైవేట్ పాఠశాలలు లేకుండా ప్రభుత్వ పాఠశాల ల్లోనే అటెండర్ పిల్లల నుండి ముఖ్యమంత్రి పిల్లలు కూడా చదివేలాగా జీవో తేవాలి అందరి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే



ట్టు చేయాలి డిగ్రీ విద్యార్థులు అయితే ప్రభుత్వం దోస్త్ అనే పేరుతో బతిమిలాడినప్పటికీ కాలేజీలో చేరని దుస్థితి ఎందుకు మరి అక్కడ ప్రతిభవంతు లైన ఉపాధ్యాయులు లేఖన కాలేజీలపై ప్రభుత్వ నిగ లేఖనా ముఖ్యమంత్రి గారు ప్రక్షాళన చేయాలి ఇట్లుఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత

**అరైవ్ అలైవ్ లో ముత్తారం ఎస్సై రవీ కుమార్..**



**ముత్తారం ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):**మండలంలో శుక్రవారం రోజు ఓడేడు గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి కర్తవ్యంగా చేయాలి ముత్తారం ఎస్సై రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి కార్యాచరణ లో భాగంగా గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి , ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ పాల్గొని ఆరైవ్అలైవ్ కార్యక్రమం నిర్వహించి ప్రజలను అవగాహనపరిచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు రోడ్డు ప్రమాదలు పెరుగుతున్న కారణంగా ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడిన ఉదంతాలు అనేకం ఉన్నాయని, చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు కారణమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై తగిన చర్యలను చేపడుతున్నప్పటికీ రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉన్నాయని, వాహనాల సంఖ్య పెరగడం, అతి వేగం, డ్రైవింగ్ లో నిర్లక్ష్యం,మందుతాగి వాహనాలు నడపడం, త్రిబుల్ డ్రైవింగ్, ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు కూడా తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కావడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు మేల్కొని డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే పిల్లలకు బైక్ లు ఇవ్వవద్దన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రమౌళి, కానిస్టేబుల్ సుమంత్ రెడ్డి అశోక్, వెంకట్ రెడ్డి హోంగార్డు గోపాల్ రాజు, వార్డు నెంబర్ దాసరి దామోదర్, గ్రామ శాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేష్, మల్ల ఫోన్ చేసి పాలను ఫోన్ చేసినాడు బిక్కినేని సుధాకర్ రావు, షేర్ స్వామి, అయితే రాజు, మొగిలి శ్రీనివాస్ పాల్గొన్నారు..



**సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయం**

## ఎదుట ఉద్యోగుల నిరసన

**మంథని, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యోగుల (టీజీఈజెఏసి) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా మంథని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఉద్యోగుల హెల్త్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లును ఒకేసారి విడుదల చేయాలని, ప్రభుత్వం ముందుంచిన 63 డిమాండ్లను పరిష్కరించి కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అరిఫుద్దీన్, డిప్యూటీ తహసిల్దార్ కిరణ్, టిఎన్ జిఓస్ జిల్లా సహాయ కార్యదర్శి టీవీఆర్వోస్, జిపిఓస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ నూకల శంకర్, రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులు, డిప్యూటీ తహసీల్దార్ రాంబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి, సదయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, జూనియర్ అసిస్టెంట్స్ మదన్ పటేల్, మండల సర్వేయర్ చంద్రశేఖర్, గ్రామ పరిపాలన అధికారులు బాబా, రవీందర్, వెంకట్రావు, స్వర్ణలత, శివ, సతీష్, సిద్దు, ప్రియ, వనజ, నరసింహులు, అయోధ్య, రికార్డ్ అసిస్టెంట్ వివేక్, సురేందర్, శ్రీనివాస్, ఓఎస్ సౌందర్య, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్స్ రాజకుమార్, పోచయ్యసర్వేయర్లు కంప్యూటర్ ఆపరేటర్లు, లైసెన్సుడు సర్వేయర్లు పాల్గొన్నారు.



## 'కాటమయ్య రక్షణ' కిట్ల పంపిణీ

**జమ్మికుంట, ఏప్రిల్17 ( ప్రజాజ్యోతి)** :జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో గీత కార్మికులకు ' కాటమయ్య రక్షణ కిట్లు ' పంపిణీ చేశారు. ఎక్సైజ్ ఎస్సై సౌమ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ... తాటి చెట్లు ఎక్కే సమయంలో జరిగే ప్రమాదాలను నివారించేందుకు ఈ కిట్లు రక్షణ కవచంలా ఉపయోగపడతాయని తెలిపారు. గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను సర్పంచ్ కొండ అర్జున్ అభినందించారు...ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది గీత కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి

**హుజరాబాద్, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి** :కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధికి చిరునామా అనిమున్సిపల్ చైర్ పర్సన్ రోంటాల సుహాసిని అన్నారు. కమలాపూర్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు డయాలసిస్ సెంటర్లను మంజూరు చేయడాన్ని హర్షిస్తూ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. డయాలసిస్ చాలా ఖర్చుతోకూడుకున్న వైద్యం అని, కమలాపూర్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సేవాదళ్ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మహిళా మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, కౌన్సిలర్ ఖాలిక్ హుస్సేన్, సీనియర్ నాయకులు చింత శ్రీనివాస్, మహమ్మద్ అశ్వక్, నరేష్, కొలిపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా కండె అజయ్



**తిమ్మాపూర్ ఏప్రిల్ 17 ( ప్రజాజ్యోతి ):**కరీంనగర్ తిమ్మాపూర్ మండల మల్లాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా కండె అజయ్, ఉపాధ్యక్షులుగా పత్రి రవి, ప్రధాన కార్యదర్శిగా మారేపల్లి స్వామి, సహాయ కార్యదర్శిగా కండె అజయ్, కోశాధికారిగా కండె కొండయ్య, ఉప కోశాధికారిగా కండె తిరుపతి, ఎన్నికయ్యారు. నందకిషోర్, మోహన్, సలహాదారులుగా కండే ఎల్లయ్య, కండె శంకర్ బాబు, ప్రచార కార్యదర్శిగా కుక్క అఖిల్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా కండె భూమయ్య, కండె మొగిలి, కండె మల్లయ్య, రాజు, పత్రి కరుణాకర్, కుక్క నరేష్, కుక్క లక్ష్మయ్య, కండె అనిల్, పత్రి సుమన్, పత్రి మొగిలి, పత్రి వెంకటేష్, పత్రి సాయి, కండె కృష్ణ, కండె సురేష్, కండె సాయత్, కండె ప్రకాష్, మోకాల్ల తిరుపతి, మోకాల్ల రాజు, కండె పోషయ్య, కండె వెంకటయ్య, కండె కొండయ్య, కండె లక్ష్మయ్య, కండె ఎల్లయ్య, కండె సతీష్, కండె రవి, కొంద్ర వంశీ, మేకల చిరంజీవి, కండె శంకర్, కండె అంజయ్య, ఈదునూరి బాబు, కుక్క శ్రీనివాస్, కొంద్ర ప్రదీప్, కొంద్ర శ్రీకాంత్, కొంద్ర రూపేష్, మోకాల్ల రవి, కండె కిరణ్ తదితరులు నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కండె అజయ్ మాట్లాడుతూ.. గ్రామంలోని యువతను ఏకం చేస్తూ, సామాజిక అభివృద్ధికి తమ సంఘం ముందుంటుందని తెలిపారు. అణగారిన వర్గాల సమస్యలపై పోరాడుతూనే, విద్య మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత మరియు సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**జమ్మికుంట, ఏప్రిల్ 17 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి డయాలసిస్ సెంటర్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్ , దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇంచార్జి ఓడితల ప్రణవ్ చిత్రపటాలకు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ నిర్ణయం వల్ల ఈ ప్రాంత పేద ప్రజలకు, డయాలసిస్ రోగులకు ఎంతో ఉపయుక్తమవుతుందని తెలిపారు. ఇప్పటి వరకు అధిక ఖర్చులతో పాటు దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స పొందాల్సి వచ్చేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందుబాటులో వైద్య సేవలు కల్పించేందుకు కృషి చేస్తోందని, ఈ కేంద్రం ప్రారంభంతో స్థానికులకు మరింత ఉపశమనం లభిస్తుందని నాయకులు తెలిపారు.సదయ్య జిల్లా సారంగపాణి మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, దుబ్బ మల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవి, పొన్నగంటి మల్లయ్య, దేశిని కోటి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ చందా రాజు, దిడ్డి రాము, పొన్నగంటి విష్ణు,కాంగ్రెస్ నాయకులు శ్రీపతి నరేష్ ,ఎగిత అశోక్ , యాట్ల అశోక్, మహిళా మండల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్యలక్ష్మి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సలీం, పొన్నగంటి మధు, నాగేంద్ర ,సలీం ,పాత ప్రసాద్, దేశిని శ్రీనివాస్ పాతకాల ప్రవీణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో వరుస చోరీలు ఛేదించిన పోలీసులు




**వీణవంక, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**వీణవంక మండల పరిసర ప్రాంతాల్లోని పలు గ్రామాల దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఒక నిందితుడిని అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉండటంతో అతని కోసం గాలింపు కొనసాగుతోంది.రూరల్ సీఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... మంచిర్యాల జిల్లాకు చెందిన కుంటాల భీమయ్య (40), మడక నర్సయ్య అలియాస్ చిరంజీవి కలిసి ఎల్బక-గంగారం గ్రామాల మధ్య పెద్దమ్మ గుడి, కోర్కల్ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ, పెద్దమ్మ దేవాలయాలు, కొండపాకలోని ఆలయాల్లో రాత్రి వేళల్లో తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి బంగారు, వెండి ఆభరణాలు, హుండీ నగదు దోచుకున్నారు.ఈ చోరీల్లో భీమయ్య బయట కాపలా ఉండగా, నర్సయ్య లోపలికి వెళ్లి దోపిడీలు చేయడం వీరి విధానంగా పోలీసులు తెలిపారు.ఈ నెల 16న రెడ్డిపల్లి గ్రామంలో తిరుగుతూ మరిన్ని చోరీలకు రెక్కీ నిర్వహిస్తున్న సమయంలో భీమయ్యను పోలీసులు అనుమానాస్పదంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.1000 నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన భీమయ్యను రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న నర్సయ్యను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ వెల్లడించారు . ఈ కార్యక్రమంలో సీఐ తో పాటు ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు 14 దరఖాస్తులు

**జమ్మికుంట, ఏప్రిల్17 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ పురపాలక సంఘంలో కోఆప్షన్ సభ్యుల ఎంపిక కోసం దరఖాస్తుల స్వీకరణ పూర్తయినట్లు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తెలిపారు. మొత్తం నాలుగు స్థానాలకు గాను ఏప్రిల్ 9 నుంచి 17 వరకు 14 దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు.. జనరల్ విభాగంలో పురుషులు 2, మహిళలు 3 మంది దరఖాస్తు చేసుకోగా, మైనారిటీ విభాగంలో పురుషులు 6, మహిళలు 3 మంది దరఖాస్తు చేశారని తెలిపారు. మొత్తం పురుషులు 8, మహిళలు 6 మంది దరఖాస్తులు సమర్పించారు.